క్లుప్తంగా

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎల్లాగౌడ్

గోదావరిఖని: దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పిలుపునిచ్చారు. జీడీకే–11వ గనిపై మంగళవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను సింగరేణిలో ఘనంగా జరుపుకోవాలన్నారు. మే 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ఆరెల్లి పోశం, గొడిశెల నరేశ్, సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, ప్రకాశ్, పొన్నం రంజిత్‌గౌడ్, గడ్డం బాలు, కీర్తి శేఖర్, అంగిడి రమేశ్, కళ్యాణ్, రియాజ్, కిరణ్, మల్లేశ్, సాయికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత బీఆర్‌ఎస్‌కు లేదు

గోదావరిఖని: రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్‌ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఆ పార్టీ రజతోత్సవ సభ పెట్టినట్లు ఉందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గట్ల రమేశ్, విజయ్, సింహాచలం, కొటం సతీశ్, మాలెం మధు, కొమ్ము వేణు, దొంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు ఇంటింటా ప్రచారం


ప్రచారం చేస్తున్న డిగ్రీ కళాశాల సిబ్బంది

మంథని: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను పెంచడానికి అధ్యాపక బృందాలు పట్టణంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించాయి. ఇంటర్ ద్వితీయలో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న విద్యాబోధన, సౌకర్యాలను వివరిస్తూ కళాశాలలో చేరాలని ప్రచారం నిర్వహించారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. పొత్కపల్లి మీదుగా జీలకుంట, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ వైపులకు వెళ్లే పలు వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ధృవపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.

షార్ట్ సర్క్యూట్‌తో వరిధాన్యం, పశుగ్రాసం దగ్ధం


దగ్ధమైన ధాన్యాన్ని చూపిస్తున్న రైతులు

ఓదెల: ఓదెల గ్రామశివారులో పెద్దకొమిర గ్రామానికి చెందిన బొంగోని రాజయ్య, జక్కుల రవి, ఐలవేని శ్రీనివాస్‌కు చెందిన వరిధాన్యం, పశుగ్రాసం షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం దగ్ధమైంది. బొంగోని రాజయ్యకు చెందిన ఎకరం పంట, జక్కుల రవికి చెందిన 20గుంటలు, ఐలవేని శ్రీనివాస్‌కు చెందిన 20గుంటలను ఇటీవల హార్వెస్టర్‌తో కోసి ధాన్యం ఆరబెట్టారు. ఊరు శివారులో గల ధాన్యం కుప్పలు, పశుగ్రాసంపై అకస్మాత్తుగా విద్యుత్తు తీగల నుంచి మంటలు చెలరేగి నిప్పులు ధాన్యంపై పడడంతో కాలి బూడిదయ్యాయి. పక్కనే ఉన్న రైతులు వచ్చి మంటలను ఆర్పివేశారు. సుమారు రూ.2లక్షల నష్టం వాటిల్లిందని వెంటనే పరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి

రామగిరి: నేత్రదానం, అవయవదానంపై ప్రతీఒక్కరు అవగాహన పెంచుకోవాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అన్నారు. మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన చిప్ప సంపత్ ఇటీవల మృతి చెందారు. కాగా సదాశయ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు నేత్రదానంపై అవగాహన కల్పించడంతో సంపత్ నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకరించారు. మంగళవారం సంపత్ సంస్మరణ సభలో ఆయన కుటుంబానికి ప్రశంసాపత్రం అందజేశారు. సదాశయ ఫౌండేషన్ సలహాదారులు నూక రమేశ్, సందెల కుమార్, కొత్తూరి మోహన్, సారయ్య, వెంకటరమణ, మాటేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. బస్సులు మరిచారు

- రూ.40కోట్లతో పెద్దపల్లి నుంచి ఓదెలకు తారురోడ్డు పూర్తి
- బస్సుల కోసం ఎదురుచూస్తున్న 30గ్రామాల ప్రజలు


పెద్దపల్లి నుంచి ఓదెల వరకు పూర్తయిన తారురోడ్డు

ఓదెల: పెద్దపల్లి నుంచి ఓదెల వరకు రూ.40కోట్లతో తారురోడ్డు వేశారు. కానీ బస్సు సౌకర్యం కల్పించలేదు. 30గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం కోసం ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం పెద్దపల్లి వరకు తారురోడ్డుతో పాటు కల్వర్టులు, బ్రిడ్జిలు, రైల్వేఅండర్ బ్రిడ్జిలు పూర్తయ్యాయి. ఏడాది క్రితమే తారురోడ్డు పూర్తయినప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సులు నడపడం కోసం సర్వే చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎదురుచూస్తున్న 30గ్రామాల ప్రజలు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మండల ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తీర్ణం, బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేశారు. బస్సుసౌకర్యం ఏర్పాటు చేయాలని ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలకు చెందిన 30గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పెద్దపల్లి నుంచి కొత్తపల్లి మీదుగా కొలనూర్ వయా ఓదెల, కాల్వశ్రీరాంపూర్, జమ్మికుంట వరకు ఆర్టీసీ బస్సులు నడపడానికి తారురోడ్డు సౌకర్యం ఉంది. అయితే ఆర్టీసీ బస్సులు నడపడం లేదని ప్రజలు వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఓదెల టూ పెద్దపల్లి దారి వెంట ఆర్టీసీ బస్సులు నడపాలని ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఓదెలకు బస్సులు నడపాలి



పెద్దపల్లి నుంచి వయా కొలనూర్ మీదుగా ఓదెలకు బస్సులు నడపాలి. తారురోడ్డు వేసినా.. ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సులు నడపటంలో అశ్రద్ధ చూపుతున్నారు. ప్రస్తుతం ఓదెల, కొలనూర్ ప్రయాణికులు ప్రయివేట్ వాహనాలను ఉపయోగిస్తున్నారు.

– మేరుగు వెంకటేశ్వర్లు, ఆర్‌ఎంపీ, కొలనూర్

సౌకర్యంగా ఉంటుంది



పెద్దపల్లి నుంచి ఓదెల వరకు తారురోడ్డుతో పాటు బ్రిడ్జిలు, అండర్‌బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణారావుకు కృతజ్ఞతలు. అలాగే పెద్దపల్లి నుంచి ఓదెల వరకు బస్సులు నడిపితే 30గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలి

బోడకుంట బాలరాజు, గ్రామస్తుడు, ఓదెల


ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో పశువుల కోసం నగరపాలక సంస్థ నీటితొట్టిలు ఏర్పాటు చేసింది. పశువులు నీరు తాగేందుకు ఏర్పాటు చేసిన తొట్లలో నీరు నింపకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్లలో వేసవి దృష్ట్యా నీరు పోయాలని స్థానికులు డిమాండ్ కోరుతున్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి


అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

రామగుండం: నాణ్యమైన నూనె గింజల విత్తనాలతో సాగు చేసే రైతులకు అధిక దిగుబడి పొందే అవకాశం ఉంటుందని, విత్తన ఎంపికపైనే దిగుబడి ఆధారపడి ఉంటుందని రామగిరి ఖిల్లా కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ (మృత్తిక శాస్త్రవేత్త) అన్నారు. అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్‌లో కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నువ్వుల పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం పంపిణీ చేసిన నాణ్యమైన నువ్వుల విత్తనాలు (జీసీఎస్–1020) రకం వినియోగించిన రైతులు మంచి దిగుబడి సాధించడం అభినందనీయమన్నారు. ముర్మూర్‌లో 25 ఎకరాలకు సరిపడా నువ్వుల విత్తనాలు అందజేశామని తెలిపారు. కేవీకే దత్తత గ్రామాలైన పెరకపల్లి, బ్రాహ్మణపల్లి, గుండారం, నాగారం, సీతంపేట, ముత్తారం, పెంచికల్‌పేటలో చేపడుతున్న వివిధ రైతు అభివృద్ధి కార్యక్రమాలను రైతులకు వివరించారు. డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ నువ్వుల పంటలో యాజమాన్య పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు, నూనె శాతం తదితర అంశాలపై రైతులకు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు గడ్డం తిరుపతి, మడ్డి తిరుపతిగౌడ్, రైతులు పాల్గొన్నారు.

మేడే వేడుకలు విజయవంతం చేయాలి

రామగుండం: మరో రెండురోజుల్లో గ్రామాల వారీగా నిర్వహించే కార్మిక దినోత్సవం మే డే వేడుకలను పంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి రామాచారి కోరారు. అంతర్గాం మండల కేంద్రంలో మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. సీఐటీయూ, పంచాయతీ కార్మికులు అడారి నర్సింగరావు, తూడూరి శ్రీనివాస్‌గౌడ్, మాలెం సురేశ్, రాపోలు విద్యాకర్‌రావు, పీతాంబర్, పెంద్రు మల్లారెడ్డి, ఉదురుకోట రాజేశ్, భీమయ్య, కరుణాకర్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికులు మేడే విజయవంతం చేయాలని ఏఐటీయూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. యైటింక్లయిన్‌కాలనీలో మంగళవారం ఆయన నాయకులతో కలిసి మేడే దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టడానికి మేడే సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలన్నారు. కేంద్ర కమిటీ నాయకులు వైవీ.రావు, ఎల్.ప్రకాశ్, రాజారత్నం, ఆర్జీ–2 బ్రాంచ్ సెక్రటరీ రవీందర్, అన్నారావు, రవికుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బుర్ర తిరుపతి, రాజయ్య పాల్గొన్నారు.

దీక్షాదినంగా నిర్వహించాలి

పాలకుర్తి: మేడేను దీక్షాదినంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని కోదండ రామాలయంలో సీఐటీయూ మండల కన్వీనర్ అరికిల్ల రామలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో మేడేకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. నాయకులు కట్ల స్వామి, కర్రావుల కిష్టయ్య, గద్దల నరసింహరాజు, కుక్క అనిల్, భారతి, కనుకయ్య, శ్రీనివాస్, మల్లేశ్, శంకర్ పాల్గొన్నారు.

ఆర్జీ–1 ఏరియాలో క్వార్టర్లకు కౌన్సెలింగ్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 ఏరియాలో అధికారులకు కౌన్సెలింగ్ ద్వారా మంగళవారం క్వార్టర్లు కేటాయించారు. కౌన్సెలింగ్‌లో 21 క్వార్టర్లకు 10మంది దరఖాస్తు చేసుకోగా అర్హతను బట్టి ఆరుగురికి క్వార్టర్లను కేటాయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో హనుమంతరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న దరఖాస్తుల పరిశీలన

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారంతో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన ముగిసిపోనుంది. పలు బ్యాంకు శాఖలు ఇందులో పాల్గొననున్నాయి. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్(గోదావరిఖని, మేడిపల్లి చౌరస్తా), బ్యాంక్ ఆఫ్ ఇండియా(జ్యోతినగర్), హెచ్‌డీఎఫ్‌సీ(రామగుండం, గోదావరిఖని) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కేడీసీసీ, యాక్సిస్ బ్యాంక్‌తోపాటు మిగిలిన అన్ని బ్యాంకుల అధికారులు దరఖాస్తుల పరిశీలనలో పాలుపంచుకోనున్నారని బల్దియా కమిషనర్ అరుణశ్రీ తెలిపారు. అభ్యర్థులు వెంట ఒరిజినల్ పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు, ఆహార భద్రత కార్డు, ఆదాయ ధ్రువీకరణపత్రం, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కమిషనర్ కోరారు.

అడ్డా కూలీలందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలి

జ్యోతినగర్: అడ్డా కూలీలందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో మంగళవారం అడ్డా కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడేను కార్మిక హక్కుల సాధన కోసం జరిగే పోరాట దీక్షా దినంగా జరుపుకోవాలని కోరారు. పిలుపునిచ్చారు. మే 20న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మే డేకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. నాయకులు కనకయ్య, వెంకటేశ్, రాధ, అడ్డా కూలీలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

కమాన్‌పూర్: జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్నకుమారిపై కొంత మంది బెదిరింపులకు పాల్పడిన సంఘటనకు నిరసనగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలుపుతూ విధులకు హాజరయ్యారు. వైద్యాధికారి సల్మాబేగం, స్వాతి, లలిత, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరి, శ్రీకాంత్, స్వర్ణలత, శారద, బాలభారతి, శ్రీలత, శ్రీనివాస్, మల్లేశ్వరి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం: డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారిపై తప్పుడు కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ ముత్తారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు అమరేందర్‌రావు, సిబ్బంది మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వహించారు.

సింగరేణి వార్తలు

ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి


సన్మానిస్తున్న జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.నాగేశ్వర్‌రావు

రామగిరి: సింగరేణి సంస్థలో ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం రీజియన్ సేఫ్టీ విభాగం జీఎం కె.హెచ్.ఎన్.గుప్తాను మంగళవారం జీఎం కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎంలు బి.సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు సీ.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ప్రవీణ్ వి.ఫాంటింగ్, అధికారులు రామ్మోహన్, కె.చంద్రశేఖర్, రాజారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాజేంద్రకుమార్, బి.సుదర్శనం, కాశీ విశ్వేశ్వరరావు, ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి


సమావేశంలో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కె.నాగేశ్వరరావు

రామగిరి: ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్‌టీయూసీ ప్రతినిధులతో మంగళవారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఏరియాలకు సంబంధించిన పలు అంశాలపై జీఎంలు, ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, సభ్యులతో చర్చించారు. ఓసీపీల్లో పనిచేస్తున్న డంపర్లు, షావల్స్‌లో ఏసీలు పనిచేసేలా చూడడం, సెంటినరికాలనీలోని పై క్వార్టర్లకు రూఫ్ లీకేజీని అరికట్టి ఎర్త్ పాయింట్లు ఏర్పాటు చేయడం, ఏపీఏ గని సర్ఫేస్, క్వారీ సర్ఫేస్‌లలో స్ప్రింకర్లు ఏర్పాటు చేయడం తదితర అంశాలపై చర్చించారు. స్ట్రక్చర్ కమిటీ సభ్యులు, ఎస్‌వోటూ జీఎంలు బి.సత్యనారాయణ, బి.వి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ప్రాజెక్టు అధికారులు జే.రాజశేఖర్, సీ.హెచ్.వెంకటరమణ, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వరరావు, అధికారులు ఉదయ్‌బాస్కర్, మతీన్ హుస్సేన్ పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి



ధర్నా చేస్తున్న జేఏసీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట జేఏసీ నాయకులు కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ఆందోళన, ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మే డే దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుపై ప్రకటన చేయాలని కోరారు. అనంతరం ఆర్జీ–2 సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక (జేఏసీ)నాయకులు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్, హెచ్‌ఎంఎస్ నాయకులు దావు రమేశ్, ఎండీ అయాజ్, శ్రీనివాస్, బుచ్చమ్మ, మేరీ, పద్మ, సమ్మక్క, రాజనర్సు, శారద, గట్టయ్య కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి


మాట్లాడుతున్న తుమ్మల రాజారెడ్డి

రామగిరి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీఏ గనిలో బ్రాంచ్ సెక్రటరీ దొమ్మటి కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 20న తలపెట్టిన సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, కుమార్, మహేశ్, ఎండీ.అహ్మద్ పాషా, ప్రభాకర్, వేణుగోపాల్, రమణారెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


రవి

యైటింక్లయిన్‌కాలనీ: సుందిళ్ల గ్రామ పంచాయతీ గడ్డంపల్లికి చెందిన బేతి రవి మూడు రోజుల నుంచి కనబడడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఈనెల 27న రవి గోదావరిఖనిలో నివాసం ఉంటున్న తన చెల్లి ఇంటికి వెళ్లి బైక్ అక్కడే పెట్టి ఉదయం 11.30కు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లల్లో, చుట్టుపక్కలా వెతికినా ఆచూకీ దొరకలేదు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. రవి ఆచూకీ తెలిసిన వారు 93478 43506, 90148 91183, 88970 71396 నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

సంక్షిప్త వార్తలు

• ప్రజలంతా ప్రధాని మోదీ వెంట నడవాలి

గోదావరిఖని: ఉగ్రవాదులపై తీసుకునే నిర్ణయం విషయంలో ప్రధాని మోదీ వెంట ప్రజలంతా నడవాలని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు పీటీ స్వామి పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మందిని చంపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నాయకులు గంట సత్తయ్య, సుంక లక్ష్మీనారాయణ, జాపాక సత్యనారాయణ, రాంచందర్‌రావు, జైహింద్, ఆగమరెడ్డి, రఘుపతి, ప్రకాశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, వేపూరి రాములు పాల్గొన్నారు.

• ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

రామగుండం: అంతర్గాం మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా యాకయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

• వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు, జై బీమ్, జై సంవిధాన్

రామగిరి: వాస్తవాలను ప్రజలకు తెలియజెప్పేందుకే జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టామని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ తెలిపారు. మండలంలోని కల్వచర్ల, లొంకకేసారం గ్రామాల్లో మంగళవారం జై బాపు, జై బీం, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించారు.

• వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన, తృతీయ భజనసప్తాహ మహోత్సవాలు

గోదావరిఖనిటౌన్: స్థానిక విరాట్‌నగర్ శ్రీకాశీ శివలింగ సహిత శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈ నెల 30నుంచి నుంచి మే 7వ తేదీ వరకు స్వామివారి ఆరాధన, గురుపూజ, తృతీయ భజనసప్తాహ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

• ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్‌లో మంగళవారం బీహార్‌కు చెందిన పప్పు కుమార్‌సింగ్(28) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బసంత్‌నగర్ ఎస్సై స్వామి వివరాల ప్రకారం బిహార్‌లోని మోరాకాస్‌కు చెందిన పప్పు కుమార్‌సింగ్ పెద్దపల్లికి చెందిన మేచినేని అజయ్ అనే కాంట్రాక్టర్ వద్ద లోడర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. స్థానిక జీడీనగర్ గ్రామశివారులోని డాంబర్‌ప్లాంట్ వద్ద ఒక షెడ్డులో నివాసం ఉంటున్నాడు. మూడునెలల క్రితం కుమార్‌సింగ్ తల్లి అనారోగ్యంతో మృతిచెందింది. అప్పటి నుంచి కుమార్‌సింగ్ తల్లిని తలుచుకుంటూ మనోవేదన చెందుతున్నాడు. తీవ్ర మనస్థాపం చెందిన కుమార్‌సింగ్ డాంబర్‌ప్లాంట్ సమీపంలోని వేపచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని యజమాని అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

• హిందూ ఐక్యవేదిక బంద్ సంపూర్ణం

జ్యోతినగర్: పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ హిందూఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలో సంపూర్ణంగా జరిగింది. మంగళవారం వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులతో పాటు చిరు వ్యాపారులు బంద్‌లో పాల్గొని పహల్గాం మృతులకు నివాళి అర్పించారు.

అంతర్గాం మండలంలో..

రామగుండం: పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ బీజేపీ పిలుపు మేరకు మంగళవారం అంతర్గాం మండలంలో బంద్ పాటించారు. పలు వాణిజ్య, వ్యాపారాలు మూతపడ్డాయి. బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, మాడ అనిల్‌రెడ్డి, ఆలకుంట మల్లేశ్, సత్యంగౌడ్, హరీశ్ ఉన్నారు.

• ఉపాధి కూలీల సమస్య పరిష్కారానికి కృషి

పాలకుర్తి: మండల కేంద్రంలో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు, రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలీఠాకూర్ మంగళవారం కలిశారు. కూలీ పనులు నిర్వహిస్తున్న ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. కూలీల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

• ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

గోదావరిఖనిటౌన్: ఆపరేషన్ కగార్ దాడులను నిలిపివేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు.

ట్రినిటి కళాశాలలో 'కల్చరల్ బాష్'


సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీలో 'కల్చరల్ బాష్' పేరిట వీడ్కోలు వేడుక నిర్వహించారు. ట్రినిటి విద్యాసంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్ సీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాంచందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.